నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి...






ఆదివారం 5, జనవరి 2025 | 8 పేజీలు


## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

మంత్రి పొన్నం ప్రభాకర్

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్‌లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

## ప్రజలకు అండగా... లకావత్







భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- పేద ఫీడి త బడుగు బలహీన వర్గాల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు హర్నిశ లు పాటుబడుతున్నరనడం లో ఎటువంటి సందేహం లేదు. పేదలు, స్నేహితులు,శ్రేయభిలాషులు ఎవరైనా సరే అన్నా, తమ్ముడా, అని పిలిస్తే నేనున్నానంటూ క్షణాల్లో వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. వారి సమస్యల ను పరిష్కరిస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నారు. అంతేకాకుండా విద్యార్థి దశ నుండే ఎక్కడ రాజీపడని తత్వం కలిగిన లకావత్ వెంకటేశ్వర్లు విద్యార్థి సంఘాలకు,పేద ప్రజల పక్షాన పోరాటభావుగా నిలిచారు. ఎవరైన సరే చిన్న ఇబ్బంది కలిగిన సంబంధిత వారు ఆయన దృష్టికి తీసుక వచ్చిన తీసుకురాకపోయినా,తెలిసిన వెంటనే ఇబ్బందులను తొలగించుటకు తనదైన శైలిలో బాధితులకు అండగా నిలిచి పనిచేస్తుంటారు..



- అన్నా అని పిలిస్తే నేనున్నా....
- కుటుంబాలకు పెద్దకొడుకుగా..
- విద్యార్థి యువజన సంఘాల నాయకుడిగా..
- విద్యార్థి దశ నుండే ఉద్యమాల బాట... లకవత్..

వివరాలు 8 లో..





## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, జనవరి - 4 : రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.

2లో

- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త
- రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



## రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

4లో

## సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



8లో


## మహావ్యక్తికి మహోన్నత సన్మానం



ప్రొఫెసర్ ఎనిక వెంకటేశ్వర్లు-శ్రీమతి పద్మావతి గార్లు

Professor in Economics | School Assistant

గత 35 సం॥లుగా డిగ్రీ అధ్యాపకులుగా పనిచేసి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, సహచరుల, ఉన్నతాధికారుల, సిబ్బంది యొక్క మన్ననలు పొందిన మా శ్రేయోభిలాషులు, మార్గదర్శి, మా గురువు గారు శ్రీ ఎనిక వెంకటేశ్వర్లు గారికి పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు సన్మానం చేయుచున్న శుభవేళ వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డా॥ కె.వి.నారాయణ్
డైరెక్టర్ : కేంబ్రిడ్జ్ స్పోకెన్ ఇంగ్లీష్, పాండురంగాపురం, ఖమ్మం.

డా॥ కె.జాల్ అభిజిత్ దేవ్
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్, ఖమ్మం.

వి. రమేష్ రావు
సాఫ్ట్‌వేర్, ఖమ్మం.

కొండె వెంకన్న
సాహితి జూనియర్ కాలేజి, ఖమ్మం.

కె. వెంకట రెడ్డి
వికాస్ డిగ్రీ కాలేజి, ఖమ్మం.

డా॥ జి. వెంకట్‌లాల్
తెలుగు ఉపన్యాసకులు
జంగారెడ్డిగూడెం.

ఎస్. రాజు యాదవ్
అడ్వకేట్, సూర్యాపేట్

కల్వల శ్రీనివాస్
బిల్డర్, ఖమ్మం.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు





ఖమ్మం, జనవరి 04: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్డు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాల్లో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్ల భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు. జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంటలో వ్యవసాయ బోరులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని మారుమూల గిరిజన గుత్తి కాయల గ్రామమైనటువంటి పూసుకుంట గ్రామ గిరిజన రైతులకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం ద్వారా తొలి విడతగా మంజూరైనటువంటి 12 బోర్లు ను శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో ప్రత్యేక ప్రణాళికతో రైతులకు వ్యవసాయ రంగం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడానికి అవసరమైనటువంటి నీటి వసతి కల్పించి తద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ దిశలోనే ప్రభుత్వం అందించే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన గిరిజన రైతులను కోరారు. ప్రభుత్వం అందించే కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకొని గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సంవత్సరం ఆఖరి కల్లా గ్రామాలకు అన్ని సదుపాయాలు కల్పించి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లిన మురళి, శ్రీరాముల ప్రసాద్, ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ఎర్రా వసంతరావు, యువజన నాయకుడు కాకరమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు





మొదటి పేజీ తరువాయి

ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలానికి చెందిన మొత్తం (42) మంది లబ్దిదారులకు 16 లక్షల ఒక వేయి ఐదు వందలు, కూసుమంచి మండలానికి చెందిన మొత్తం (64) మంది లబ్దిదారులకు 18 లక్షల 80 వేల 500 రూపాయలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో పేదలు కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మార్పు కావాలని పేదలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇండ్లు కావాలని దరఖాస్తు చేశారని, ఇప్పటి వరకు 64 లక్షల దరఖాస్తుల సర్వే ఈ యాప్ ద్వారా పూర్తి చేశామని, మిగిలిన దరఖాస్తుల సర్వే మరో నాలుగు రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో వివిధ దశలలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రైతులు, యువకులు, మహిళల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో రైతన్నలకు శుభవార్త ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా షేక్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఆధునిక భారత దేశ మొట్ట మొదటి ముస్లిం మహిళా విద్యావేత్త "ఫాతిమా షేక్" జన్మ దిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాలతో పాటు ఉర్దూ మీడియం విద్యా సంస్థల్లో అధికారికంగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సావిత్రి బాయి పూలే తో కలిసి అణగారిన వర్గాల మహిళలకు, పిల్లలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి, భారత దేశ మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫాతిమా షేక్ జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల స్కూల్ మరియు కాలేజీలతో పాటు ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్ లలో, కాలేజీలలో జనవరి 9న అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ విషయంపై మైనారిటీ గురుకులాల కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్ ,మైనారిటీ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి, డైరెక్టర్ మైనారిటీ కార్యదర్శులకు లేఖలు రాశామన్నారు.

# బాల శాస్త్రవేత్త ట్రోఫీ సాధించిన వరుణ్ కోమల్




గైడ్ విష్ణు ప్రియ, కోమల్ ను సన్మానించిన జిఎం కృష్ణయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో బాల శాస్త్రవేత్త ట్రోఫీ అవార్డును ఇల్లందు సింగరేణి పాఠశాల విద్యార్థి వరుణ్ కోమల్ సాధించుకున్నారు. జాతీయస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ బాల శాస్త్రవేత్త ట్రోఫీ సాధించిన ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల టి.వరుణ్ కోమల్ గై టీచర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో స్మార్ట్ అగ్రికల్చర్ రోబో తో విత్తనాలు నాటడం, నేల సదును చేసి నేలకు అవసరమైన ఫెర్టిలైజర్ పిచికారి, నేల తేమ శాతం గుర్తించి నీటి సాగుబడి తెలుసుకోవడం ఈయంత్రము మూడు వ్యవసాయ పద్ధతుల్ని ఉపయోగించుకోవటానికి నూతన వ్యవసాయ పద్ధతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం తో ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తికి అవసరమైన సాంకేతిక టెక్నాలజీని రూపొందించి ఆవిష్కరించారు. జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో జరిగిన జాతీయ స్థాయికి జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆర్ బి వి పి సోనిపట్ హరియణ రాష్ట్రం లో 26 డిసెంబర్ 2024 నుండి 31 డిసెంబర్ 2024 వరకు జాతీయ స్పోర్ట్స్ యూనివర్సిటీ రాయ్ ఆవరణంలో జరిగాయి. ఇల్లెందు సింగరేణి పాఠశాల నుండి ప్రదర్శనలో పాల్గొని ప్రదర్శన ప్రశంస పత్రము, నూతన బాల శాస్త్రవేత్తగా సైన్స్ ఎగ్జిబిషన్ ట్రోఫీ అవార్డుతో సర్టిఫికేట్ ట్రాక్ షూట్ వాటర్ ఫ్లాస్కో బహుమతులు పొందిన టి. వరుణ్ కోమల్ ను, దినికి ప్రోత్సహించిన అటల్ థింకర్ లాబ్ ఇంచార్జ్, గైడ్ టీచరుగా వ్యవహరించిన ఎం విష్ణు ప్రియ ను, జాతీయ సైన్స్ ప్రదర్శన క్యాంపు కార్యక్రమానికి ఎస్కార్ట్ గా వెల్లిన ఏ శ్రీనివాసరావుని ఇల్లందు ఏరియా జిఎం వి కృష్ణయ్య శనివారం నాడు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జివి మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ప్రాజెక్టు గైడ్ టీచర్ విష్ణు ప్రియ, కో గైడ్ టీచర్ ధనలక్ష్మి, ఎస్కార్ట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి




తహసిల్దార్ కార్యాలయంఎదుట సిపిఎం ధర్నా



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు,మౌలిక సదుపాయాలు కల్పించాలని శనివారం తాసిల్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా సిఎస్పి బస్తీ గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ శివారులో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం పాత బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కోట రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం పార్టీ మండల కార్యదర్శి ఆ లేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు పట్టణానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు త్రాగునీరు, కరెంటు, ఇంటినంబర్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని రెవెన్యూ, అటవీ శాఖ, సింగరేణి,మున్సిపాలిటీ వారు ఈ భూమి మాదంటే మాదని వంతులు పెట్టుకుంటూ దాటేస్తున్నారన్నారు. గత ఆరు సంవత్సరాలుగా త్రాగు నీరు, కరెంటు మౌలిక వసతుల లేమి తో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పాములు, విష పురుగుల బారిన పడి అవస్థలు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ ధర్నాను ఉద్దేశించి పార్టీ మండల నేతలు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఎస్ కే ఖాదర్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూరపాటి వీరభద్రం, గడ్డం వెంకన్న,వైకుంఠం,రాజు, కమల, హసీనా, విజయ , రాజేష్,కోటమ్మ, నీలారాణి,భీముడు,హుస్సేన్, భవాని, సుజాత, వెంకటేశ్వర్లు, కవిత, సరోజ పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా యాదాల వెంకటేశ్వర్లు..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా యాదాల వెంకటేశ్వర్లు (వెంకన్న) ను ఏకగ్రీవంగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదే వీరయ్య ఆదేశానుసారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియమక పత్రాన్ని శనివారం క్యాంప్ కార్యాలయంలో అందజేసి శుభాకాంక్షలు తెలిపారన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నాయకులు, కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని, రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దోసపాటి రాంబాబు, చల్లా పుల్లయ్య, కటారి రాజబాబు, పర్సా రాంబాబు, పాల్గొన్నారు.

# బీసీలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు

## కుల గణనతో బీసీలకు అవకాశాలు :రామిశెట్టి నాగేశ్వరావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** బీసీల హక్కులు,రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ బీసీలను పట్టించుకోలేదని, అధికారం కోల్పోయిన సంవత్సరం తరువాత బీసీలపై అ పార్టీ ముఖ్య నాయకులు లేని ప్రేమను వలకబోస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏం చేసిందని ప్రశ్నించే ముందు, బిఆర్ఎస్ బీసీలకు ఏం చేసిందో వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పిసిసి అధ్యక్షులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.బిఆర్ఎస్ కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ వ్యక్తి ని అధ్యక్షుడిగా నియమించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలను సామాజికంగా, ఆర్థికంగా వెనకబాటుకు గురిచేసింది బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లేనన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కుల గణన వివరాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 4వ,రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలి కార్మికుల సమ్మె - జేఏసీ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** గత ఏడాది అక్టోబర్ 3న జరిగిన సమ్మె ఒప్పందాన్ని అమలు చేయాలని గత నాలుగు రోజులుగా సివిల్ సప్లై హమాలి కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు.నాలుగో రోజు శనివారం సమ్మె ప్రారంభించిన జేఏసీ నాయకులు దేవరకొండ శంకర్ తాళ్లూరి కృష్ణ షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సివిల్ సప్లై కమిషనర్, జేఏసీ నాయకులకు మధ్య జరిగిన ఒప్పందాన్ని మూడు నెలలు దాటిన నేటి వరకు జీవోని విడుదల చేసి ఏరియాస్ చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని హమాలీ కార్మికుల పెరిగిన జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక గత ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తుందని ఇది సరికాదని వారన్నారు. వెంటనే చేసుకున్నా ఒప్పందానికి జీవో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు బి సదానందం, మధు,వీరన్న, రామ్మూర్తి, గాంధీ, ఎలేందర్, శ్రీను, సీతారాములు,బొల్లి రవి, సందీప్, రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదానంలో పాల్గొన్న హతిరామ్ నాయక్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** బొమ్మనపల్లి గ్రామం తులశ్యా నాయక్ తండా లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద గత41 రోజులుగా దీక్షా చేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హతి రామ్ నాయక్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. గురు స్వాములు బాణోత్ కిషన్ స్వామి గూగులోత్ హేమచందర్ స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథిరామ్ నాయక్ కుటుంబ సభ్యులతో సహా పాల్గొని అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది. అయ్యప్ప స్వాములు ఎంతో కఠోర దీక్ష 41 రోజులు చేసి శబరీ వెళుతున్న సందర్భంగా వారికి, వారి కుటుంబాలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు. అనంతరం మహా అన్న దాన కార్యక్రమం లో 26 స్వాముల కుటుంబం సభ్యులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

# ప్రశంస పత్రాన్ని నగదును బహుమతిగా అందుకున్న విద్యార్థి వల్లి



**బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని సారపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కింతాడ వల్లి శ్రీ కృష్ణవేణి ఈటీవీల జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో అన్ని విభాగాల్లో 100కి 83 మార్కులు సాధించింది. జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని నగదును బహుమతిగా అందజేశారు.ఈ విద్యార్థిని కి ప్రోత్సాహాన్ని అందించిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు వీరజ,తల్లిదండ్రులకు ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరికి విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

## సిపిఐ లో 50 కుటుంబాల చేరిక



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)–** నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పనిచేస్తున్నారు. శనివారం సుజాతనగర్ మండల పార్టీ ఆధ్వర్యంలో బేతంపూడి మాజీ ఎంపీటీసీ సభ్యులు బాణోత్ సక్రం నాయక్,పుల్సింగ్,వార్డు మెంబర్లు వంకుడోత్ శాంతి, కున్సోత్ శాంతి, బానోత్ సుభద్ర, ధారావత్ బద్రు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కిషన్,ధరవత్ వీరన్న, కిరణ్,తో పాటు, బేతంపూడి నాణ్యతండ గ్రామాలు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారథ్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని వారు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్స్ కంచర్ల జమలయ్య,పిడుగు శ్రీనివాస్,ధర్మరాజు,యూసఫ్, సుజాతనగర్ మండల పార్టీ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు,జక్కుల రాములు,కుమారి హనుమంతరావు కుమారి కృష్ణ, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, మాజీ ఎంపిటిసి సభ్యులు గణేష్, బొడ్డు కేశవులు, కోమటిపల్లి రాజేష్,భూక్యా శ్రీనివాస్,భాగం కృష్ణ, బోడా రమేష్,అజ్మీరా కళ్యాణ్,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి






## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)** – రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతమాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించలేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రతామాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖలను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులతో ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖలు తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరపాలని, రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల జరిగే ప్రాణనష్టం కంటే రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ప్రాణనష్టం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పొందుపరిచేలా చూస్తామన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్ వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రహదారులను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల వెంట అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు, ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక ప్రజల వారధిగా అభివృద్ధి చెందాలి

### పత్రిక వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో దేవ వర కుమార్



**కరకగూడెం: సూర్య (మేజర్ న్యూస్ )**– దినపత్రికలు నిత్యం ప్రజలకు వారధిగా అభివృద్ధి చెందాలని సమాజంలోని సమకాలిన అంశాలను చైతన్యం దిశగా పెంపొందే లక్ష్యంగా సూర్య దినపత్రిక అభివృద్ధి చెందాలని మండల ఎంపీడీవో దేవవర కుమార్ పేర్కొన్నారు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పత్రిక వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం వారు పత్రిక విలేఖరి గొగ్గలి కృష్ణకు, పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వార్త పత్రికలు ప్రజలకు, ప్రభుత్వాలకు వారదిగా ఎనలేని కృషి చేస్తున్నాయని సూర్య దినపత్రిక నిత్యం ప్రజల మన్ననలు పొందాలని మరింతగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపిఓ భాస్కర్, సమత్ బట్టుపల్లి పంచాయతీ కార్యదర్శి మారుతి ,సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేబోయిన రామారావు, కొమరం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణంలో గల అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఆవిష్కరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల చైర్మన్ తాళ్లూరి హరిబాబు,చిరుత మహేష్,చింతల లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్న్యూస్)**– కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాజువాలిటీలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు త్వరితగతన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శనివారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి లో పురోగతిలో ఉన్న పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఆసుపత్రిలో ఇప్పటికే ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నవని, అదనంగా ఆసుపత్రికి కేటాయించిన ఐదు డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి వార్డును కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న డయాలసిస్ వార్డులో తగినంత ప్రదేశం లేనందు వలన క్యాజువాలిటీలో డయాలసిస్ వార్డును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేసి ఆ రూమ్ లో డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని, సిబ్బంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రమేష్, ఆర్ఎంపీ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన రెట్లు చెల్లించక పోవటంతో సమ్మెకు దిగిన జిసిసి కార్మికులు




### మద్దతు ప్రకటించిన సిపిఐ (ఏంఎల్)మాస్ లైన్ ప్రజా పంథా

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**– తెలంగాణ పౌరసరఫరాల సంస్థ, జీసిసి హమాలిల 2024–2025 ఎగుమతి–దిగుమతి రేట్ల పెంపుకై గత ఏడాది అక్టోబర్ 3న జరిగిన ఒప్పందం ప్రకారం తక్షణమే జీసీసీ విడుదల చేసిన ఒప్పందంలో అంగీకరించిన విధంగా పెరిగిన రేట్లకు అనుగుణంగా ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయీస్, జీసిసి హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ ముగిసింది. 2024–2035 సంవత్సరాలకు దూతన రేట్లను పెంచాలని కోరుతూ హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక ధవాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికై 10 నెలల తర్వాత అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లను చెల్లిస్తామని ప్రస్తుతమున్న రూ.26/–ల నుండి రూ.29/–లకు అనగా రూ.3/–లు పెంచారు. ఈ హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు కావస్తున్నా జరిగిన ఒప్పందం ప్రకారం నేటికి కనీసం జీఓ విడుదల చేయలేదు. పెరిగిన ధరలకనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఈ సమ్మెకు మద్దతు ప్రకటించిన,సి పి ఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు అమర్లపూడి రాము, ప్రభాకర్, పండురి వీరబాబు, రొక్కల అనిల్ కుమార్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు త్రాగి మహిళ వ్యక్తి మృతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి4)తలలో కనుతుల వ్యాధితో బాధపడుతూ విసిగిపోయిన మహిళ పురుగుమందు త్రాగి ఆత్యహత్మ చేసుకున్న ఘటన కారేపల్లి మండలం ఈట్యాతండాలో శనివారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం ఈట్యాతండా కు చెందిన జాటోత్ రాణి(35)తలలో కనుతల వ్యాధితో బాధపడుతుంది. ఇప్పటికే రూ.4 లక్షలు ఖర్చు అయినా వ్యాధి నయంకాకపోవటం, విపరీతమైనతలనొప్పితో తాళ్లలేక పోతుంది.ఈక్రమంలో ఈనెల 2వ తేదిన ఇంట్లో కలుపుమందు సేవించింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను కొత్తగూడెంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో రాణి మృతి చెందింది.భర్త జాటోత్ శ్రీను పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి4) మండల పరిధిలోని విద్యా తండ గ్రామానికి చెందిన వ్యక్తి అనారోగ్యం తాళ్ల లేక పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఈట్యాతండాకు చెందిన జాటోత్ రాణి కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆర్థిక సాయం అందించారు.జాటోత్ రాణి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే దహన ఖర్చులకు రూ.5 వేలను మహిళ కాంగ్రెస్ నాయకురాలు గుగులోత్ నాగమణి ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.బాధిత కుటుంబాన్ని నాయకులు ఓదార్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందర్,బానోత్ లాలు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దబీరవల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జల్లా సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ జిల్లా సత్యనారాయణ ఉపాధ్యాయ విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని,విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. జిల్లా సత్యనారాయణ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనిసూచించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులందరూ ముందుకు సాగాలన్నారు పెద్దబీరవల్లి సొసైటీ అధ్యక్షులుచింతల చెరువు కోటేశ్వరావు, మాజీ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు గుగులోతు పంతు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మండెపుడి నరేష్, తదితరులు పదవీ విరమణ ఉపాధ్యాయుడు జల్లా సత్యనారాయణ ను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలని ఇందిరా మహిళా శక్తి అమలు....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన స్త్రీ టీ స్టాల్ ను మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను అభినందించారు.మహిళలు స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో వ్యాపారవేత్తలుగా ఎదిగి, ఆర్థికంగా బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## వరుస దొంగ తనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



తేది. 04.01.2025 న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ మరియు సీసీఎస్ పోలీస్ సిబ్బంది తో కలిసి ఖమ్మం రాపర్తినగర్ నందు వాహనములు తనిఖీ చేస్తుండగా, ఒక వ్యక్తి బ్యాగ్ తో అనుమానాస్పదంగా రాగా అతని బ్యాగ్ చెక్ చేయగా ఆ బ్యాగులో బంగారు వెండి ఆభరణాలు వున్నాయి. అనుమానంతో అతనిని విచారించగా తన పేరు, గుగులోత్ నవీన్ S/O నాందేవ్, 19సం..కులం: లంబాడా, వృత్తి:ప్రైవేట్ జాబ్ r/o నల్లగుండితండా గ్రామం, నెల్లికుదురు మండలం మహబూబాబాద్ జిల్లా అని చెప్పి, తాను 2024 డిసెంబర్ నెలలో ఖమ్మం బై పాస్ రోడ్ లోని SRC టవర్స్ అపార్ట్మెంట్ 4 వ ఫ్లోర్ లో రాత్రి సమయం లో ఒక ప్లాట్ తాళం పగలగొట్టి బీరువా లో వున్న బంగారు, వెండి వస్తువులు దొంగిలించానని అదే విధంగా 2024 ఆగస్టు నెలలో కుషాయిగూడ మేడ్చెల్ దగ్గర ఒక స్కూటీ ని, మరియు డిసెంబర్ నెలలో మేడ్చెల్ లో రెండు ఇండ్లలో దొంగతనాలు చేసినానని, అదే డిసెంబర్ నెలలో హన్మకొండ లో ఒక ఇంటిలో దొంగతనం చేసినానని తెల్పినాడు. ఈరోజు అట్టి దొంగ సొత్తుతో పోలీస్ వారికి పట్టుబడడం జరిగింది. అతను 2016 నుండి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ హైదరాబాద్, మొదలగు జిల్లాలలో అనేక దొంగతనాలు చేసినట్లు చెప్పినాడు.చోరీ నిందుతులు పట్టుకొని ప్రాపర్టీ రికవరీ లో కీలకంగా వ్యవహరించి చేధించిన ఖమ్మం టూ టౌన్ పోలీసులను సిసిఎస్ ఏసీపీ గారిని పోలీస్ కమిషనర్ అభినందించారు .

**అతనివద్దనుండి రికవరి చేసిన ప్రాపర్టీ వివరములు**

1. బంగారు గాజులు -4, 2. బంగారు చైన్లు -2, 3. నల్లపూసల గొలుసులు -2, 4. బంగారు నెక్లెస్లు -2, 5. బ్రాస్లెట్ -1, 6. బంగారు ఉంగరాలు-5, 7. జత చెవి బుట్టలు, 8. లక్ష్మి కాసుల బిళ్ళలు -9

**వెండి వస్తువులు**

1. వెండి పళ్లం, ఇతర పూజ వస్తువులు- 1.5KG, - 290, 25 :=ం: 16,80,000/-, -Rs:1,20,000/-, మొత్తం వస్తువుల విలువ : 18,00,000/-



## యుటిఎఫ్ నాయకులకు ఘన స్వాగతం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

కాకినాడలో జరగుతున్న ఏపీ యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలకు పతాకజాతా హైదరాబాదు నుండి నల్గొండ మీదుగా ఖమ్మం నుంచి కాకినాడకు వెళుతున్న జాతా బస్సులకు పెనుబల్లి యుటిఎఫ్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీని నిర్వహించి పెనుబల్లి నుంచి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కార్యదర్శి వి.వి రామారావు, జి వీరస్వామి, కే శ్రీనివాసరావు, జి హనుమంతు, ఆర్ వీరభద్రరావు, టి మురళీకృష్ణ, ఎం నరసింహారావు, వి తిరుపతి రావు, కె ఎస్ ఎస్ రాజు, జి రాములు, కే వెంకటేశ్వర్లు, ఎం రాము, బండి రాము, జి రవికుమార్, ఎస్ పుల్లారావు, టి రమేష్, ఎస్ వెంకటేశ్వర్లు మహమ్మద్ రఫీ, ఎల్ తిరుపతి రెడ్డి, వై వెంకటరెడ్డి, ఇ. వెంకట గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## టెలికం బోర్డ్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా 'ఉమ్మినేని'

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



బిఎస్ఎన్ఎల్ టెలికం బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్ గా మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మినేని కృష్ణ నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి టెలికం బోర్డు మెంబర్ గా నియామక పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రాం సహాయం రఘురాం రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో పాటు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టెలికం బోర్డు అడ్వైసరి మెంబర్ గా ఎంపికైన ఉమ్మినేని కృష్ణను ప్రముఖ వైద్యులు, పార్టీ జిల్లా నాయకులు కోట రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు సంస్థకు అందజేస్తానని ఆయన తెలిపారు. గ్రామీణ స్థాయిలో బిఎస్ఎన్ఎల్ సేవలు మెరుగయ్యేందుకు కృషి చేస్తానన్నారు. ఉమ్మినేని కృష్ణకు అభినందనలు తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు ఎన్ని గంటల మురళి, భూక్య సైదా నాయక్, చిలక వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాసరావు చింతలచెరువు లక్ష్మీనారాయణ బంధం తిరుపతిరావు, నర్సోత్తమ రెడ్డి, తోటకూర వెంకటేశ్వరరావు, సామినేని రాంబాబు, గాలి కృష్ణ, చంద్ర వెంకటరావు లు వున్నారు.

# లారీ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

లారీ డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, భూక్య శ్రీనివాస్, శీలం నరసింహా రావు,డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఈ ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ లారీ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, రోజువారి వేతనం 800 రూపాయలు ఇవ్వాలని, కమిషన్ నూటికి ఆరు రూపాయలు చొప్పు నివ్వాలని, రోజువారి బేటా100 రూపాయలు ఇవ్వాలని, ట్రిప్పు మామూలు 200 రూపాయలు ఇవ్వాలని, ఈ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించే దిశగా లారీ ఓనర్స్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు. నేడు నిత్యవసర సరుకులు తో పాటు విద్యా వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగాయని, లారీ డ్రైవర్లకు ఇచ్చే వేతనం అరకొరగా మాత్రమే సరిపోతుందన్నారు. వారు చేసే పని ప్రమాదంతో కూడుకున్నదని, వారి డ్యూటీ కి వెళితే ఇంటికి వస్తారా రారా అనే డ్రైవర్తో తమ కుటుంబం బ్రతకాల్సి వస్తుందని తెలిపారు. లారీ ఓనర్స్ తమ వద్ద పనిచేసే



డ్రైవర్లను మానవతా దృక్పథంతో ఆలోచించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. లారీ ఓనర్స్ కానీ, డ్రైవర్స్ గాని పట్టదలకు పోకుండా మానవత్వంతో సమస్యను పరిష్కరించాలని తెలిపారు.పరిష్కారం చేయకపోతే రేపటి నుండి లారీలను కదలనియమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పడకండి మురళి లారీ డ్రైవర్ల అధ్యక్ష కార్యదర్శులు, లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం....

**- సీఎం సహాయనిది పేదలకు ఒక వరం....**

**-రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.లోక్యాతండా గ్రామంలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కోక్యాతండాలో రూ. 15లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లింగారాంతండాలో రూ. 20లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు... ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారి పేర్కొన్నారు. గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగితిన పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని వారన్నారు. అనంతరం ధర్మ తండా శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి మాలదారులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



**సీఎం సహాయనిధి పేదలకు వరం**

సీఎం సహాయనిధి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఒక వరం లాంటిదని మంత్రి పొంగులేటి అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండ పల్లి, బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకంలో వివిధ రకాల రోగాలను అదనంగా చేర్చి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొమరవెల్లి ఆలింగ లింగారెడ్డి, ఆఫీసుద్దీన్, భీష్మ చారి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్ రావు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, బెల్లంకొండ వెంకన్న,బారి వీరభద్రం, చాట్ల పరశురాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,త`దితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన

**-విద్యార్థులకు బహుమతులు అందజేత.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాసరావు, సహాయ ఇన్స్పెక్టర్ దినేష్ శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. రోడ్డు భద్రతకు సంబంధించి కఠిన ప్రశ్నలకు సైతం సమాధానం చెప్పిన మన్విత్ అనే విద్యార్థికి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు రూ. 1000 నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు




దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అంబులెన్స్, పోలీస్ లకు ఫోన్ చేయడంతో పాటు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు వారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. జీబ్రా క్రాసింగ్ లైన్స్, రోడ్డు సిగ్నల్స్ , పట్ల అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రయోజనాలు వివరించారు.

# కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో జేవియర్ విద్యార్థి ప్రతిభ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (స్వయం ప్రతిపత్తి) హెచ్ ఈ పి ఏస్ మొదటి సంవత్సరం చదువుతున్న నడ్డి ప్రవీణ్ కుమార్ అను విద్యార్థి ఇటీవల జరిగిన కరాటే పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం మరియు రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించి కళాశాలకు వన్నె తేవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. గోపి మరియు అధ్యాపక బృందం ప్రవీణ్ కుమార్ ను అభినందించడం జరిగింది .ఇతను ప్రతిభను చూసి సత్తుపల్లి పట్టణం మురిసిపోతుంది.

## మామ హత్య కేసులో నిందితురాలిని అరెస్టు చెసిన.. ఎస్సై రాజారావు, సీఐ తిరుపతి రెడ్డి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి4)నిద్రిస్తున్న మామపై వేడిగా కాగుతున్న నూనెను పోసి హత్య చేసిన కేసులో నిందితురాలిని శనివారం కారేపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.సింగరేణి మండలం ఫైల్తండాలో డిసెంబర్ 28న అజ్మీర బాబు మంచంపై నిద్రిస్తుండగా కోడల్కైన అజ్మీర ఉమ వేడిగా కాగుతున్న నూనెను మామ ముఖంపై పోసింది. దీంతో అజ్మీర బాబు వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ31వ తేదిన మృతి చెందాడు. మృతిని అల్లుడు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసిన సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి నిందురాలిని శనివారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్.....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొల్లెనపాడు పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**



విద్యార్థుల్లో సమానత్వాన్ని పెంపొందించుటకు ఏకరూప దుస్తులు సూచికగా పనిచేస్తాయని జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా మండలంలోని గొల్లెనపాడు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ విశిష్ట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్ర రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు, జి రామకృష్ణ, ఆర్ సాంబచారి ,సిహెచ్ తిరుమలయ్య, బండారు సరిత, ఊటుకూరు శైలజ, మల్లెంపాటి చంద్రశేఖర్, మిట్టపల్లి భాస్కర్, కట్ల సురేష్, నరేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనినారు.

# కంపోస్ట్ ఎరువులతో మిర్చి, పత్తి,సాగు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామం లోనివసిస్తున్న ఉన్నత విద్యావంతురాలు కామినేని శ్రీదేవి అనే మహిళ వ్యవసాయ రంగంలో కంపోస్టు ఎరువులతో మిర్చి పత్తి సాగు చేసి అధిక దిగుబడులు తో లాభాలు అర్జిస్తుంది వైరామండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కామినేని శ్రీనివాసరావు శ్రీదేవి దంపతులు వ్యవసాయ రంగంలో మిర్చి పత్తి సాగులో అధిక లాభాలు గడిస్తున్నారు భర్త శ్రీనివాసరావు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగిగా విధులు నిర్వహించి రిటైర్మెంట్ అనంతరం కేజీ సిరిపురం గ్రామంలో సొంత భూమిలో వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు సొంత గ్రామంలో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకోవాలని ఆలోచనతో మూడు ఎకరాల మిర్చి తోటను సాగు చేశారు మిర్చి సాగుకు శ్రీరామ్ బయో సీడ్స్ యామిని కంపెనీ విత్తనాలను వాడటంతో మిర్చి పంట ఇరగ కాసింది దీంతో మహిళా రైతు శ్రీదేవి సాగుచేసిన పంటను స్థానిక రైతులు కంపెనీ ప్రతినిధులు పరిశీలించి మహిళా రైతును అభినందించారు ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోయేందుకు నాణ్యమైన విత్తనాలను వాడటం వలన మిర్చి పత్తి సాగులో అధిక దిగుబడులు వచ్చాయని ఆమె తెలిపారు ఇప్పటివరకు మిర్చి పంటకు ఎలాంటి వైరస్లు చౌక లేదని ఆమె తెలిపారు ఎకరానికి 40





కింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు రెండు ఎకరాలలో పత్తి పంటను సాగు చేసి ఎకరానికి 20 కింటాలు చొప్పున 40 క్వింటాళ్ల ప్రత్తిని దిగుబడులు సాధించినట్లు ఆమె తెలిపారు రైతులు సాగు చేసే పంటల విషయంలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి పంటలు సాగు చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బయో సీడ్స్ యామిని మిర్చి కంపెనీ నిర్వాహకులు శివశరణ్ రెడ్డి ఎండి ఓ రామకృష్ణ డిస్టిబ్యూటర్స్ కోకా శ్రీనివాసరావు వెంకట్ రెడ్డి రైతులు పర్చూరు రామారావు ఎంపీటీసీ మట్టూర్ కృష్ణారావు కామినేని శ్రీనివాసరావు నల్లమోతు భద్రం కనక రత్నం నారపోగు అయోధ్య రాములు రామయ్య గంగదేవల నరసింహా పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం పట్టణం లో మోగిన నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికల శంఖారావం

## -నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-**

ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికల శంఖారావం మోగింది.ఖమ్మం పట్టణ సంఘ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ పోటీచేసేందుకై నావినేషన్ ప్రక్రియలో భాగంగా ఖానాపురం లోని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నగర ప్రధాన కూడళ్ల మీదుగా 200 మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సరిత క్లిని క్ సెంటర్ లోని నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న యలమందల జగదీష్ మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని,తమ హక్కుల సాధనలో పోరాడేందుకు ముందు వరుసలో ఉంటానని సంఘాన్ని బలోపేతం



చేస్తూ,ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల రాము, సురభి సైదులు, విజయ్, తుపాకుల కృష్ణ, రాసమల్ల నరసింహారావు,యలమందల కోటయ్య,గుళ్లపల్లీ నరేష్, అద్దంకి పాపారావు యలమందల శ్రీనివాస్, శ్రీకాదా శ్రీనివాస్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన పెనుబల్లి జూనియర్ కాలేజ్ విద్యార్థులు

## - ఖమ్మంలో ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




ఖమ్మంలో జరిగిన ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ పెనుబల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని కవిత డిగ్రీ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ లో పెనుబల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పాల్గొని తమ కళా ప్రతిభను చాటారు. యూత్ ఫెస్టివల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి సోలో సాంగ్స్, క్విజ్, క్లాసికల్ డాన్స్, పోస్టర్ పెయింటింగ్ విభాగాలలో పెనుబల్లి విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనతో ప్రథమ స్థానాలను గెలుపొందారు. సోలో సాంగ్ విభాగంలో ఇంటర్ సెకండియర్ పానెం సౌజన్య, పోస్టల్ పెయింటింగ్లో వి. శ్రావ్య, క్లాసికల్ డాన్స్ లో సిహెచ్ పూజిత, క్విజ్ విభాగంలో స్పందన, ట్రైసిన్, ఆరిఫ్, ప్రథమ బహుమతులు గెలుపొందారు. ప్రథమ బహుమతులు గెలుపొందిన విద్యార్థుల తరఫున ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రత్నాకర్ బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ యూసఫ్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రత్నాకర్, నాగేశ్వరరావు, ప్రమీల విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మూడు రోజులు జైలు శిక్ష: ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి ( స్పెషల్ మొబైల్ కోర్టు) బి. నాగలక్ష్మి గారు మూ డు రోజులు జైలు శిక్ష విధించారు.రోడ్డు ప్రమాదాల నివా రణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ.... మద్యం మత్తులో పట్టు బడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్షీట్లు దాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన గొల్లగూడెం కు చెందిన లారీ డ్రైవర్ కు మూడు రోజులు శిక్ష విధించడంతో పాటు మరో నలుగురికి ఆరు వేల నుండి 2500/- వరకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతోందని, ఒక్కరి అజాగ్రత్త ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోందని అన్నారు. కొన్నిసార్లు మనం కరెక్టుగానే వెళున్నా, అవతలి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తోందని, అయితే ఎక్కువ కేసుల్లో ప్రమాదాలకు మద్యం మత్తే కారణం అవుతున్నాయని అన్నారు. మందేసి రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# జనవరి 30 వరకు ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు గడువు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 5 :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 1, 3, 5 సెమిస్టర్ ల పరీక్ష ఫీజు గడువు ఈ నెల 30 వ తేదీ వరకు కలదని మధిర స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం. ఇందిర శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. పరీక్ష ఫీజును దగ్గరలోని మీసేవ లేదా టీఎస్ ఆన్లైన్ లో చెల్లించాలని తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు ఐదవ సెమిస్టర్ పరీక్షలు అలాగే మార్చి 7 తేదీ నుంచి 13 తేదీ వరకు మూడవ సెమిస్టర్ పరీక్షలు మార్చి 15వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని మధిర స్టడీ సెంటర్(094) కోఆర్డినేటర్ తెలిపారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర సెల్ నెంబర్ : 7382929694 ను సంప్రదించాలని తెలిపారు

# నల్లబోతుల మంగయ్య మెమోరియల్ ట్రస్ట్కు వితరణ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




నల్లబోతుల మంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మంగయ్య కుమారుడు, డి అర్ డి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నల్లబోతుల రవి శనివారం స్థానిక సిద్దారం రోడ్డులోని స్వర్ణిక దివ్యాంగుల సేవ ఆశ్రమన్ని సందర్శించి ఆశ్రమనిర్వహకులు వలపర్ల రవి కుమార్ వికలాంగులకు చేసే సేవలకు అభినందించారు ఆశ్రమంలో ఉన్న దివ్యాంగులకు 5116/- రూపాయలను అందజేసినారు. ఇదేవిధంగా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి దివ్యాంగులకు తోడుగా నిలవాలని కోరినారు . ఈ కార్యక్రమంలో మంగయ్య కుమారుడు ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ,ప్రసాద్ , మనవడు, ట్రస్ట్ అధ్యక్షులు నర్సన్, నిర్వాహకులు ఝాన్సీలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో స్విట్స్ పంపిణీ



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 5 :**

పట్టణంలో ప్రముఖ సీనియర్ రాజకీయ పార్టీ నాయకులు లక్కినేని కృష్ణ నివాస గృహం లో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదినం లో బాగంగా మీడియా మిత్రులకు స్విట్స్ పంపిణీ చేయడం జరిగింది .అనంతరం ఏనుగు సత్యంబాబు మాట్లాడుతూ, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన సందర్బంగా మీడియా మిత్రులకు స్వీట్స్ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఏనుగు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, తోట సుబ్బారావు, నోటి కృష్ణారెడ్డి,రాజబోయిన శ్రీనివాస్, బొల్లం రామారావు, సాంబ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా... లకావత్



### ప్రజా సంక్షేమం ... అభివృద్ధే శాశ్వతం...



ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి అందవలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా, గ్రామాల అభివృద్ధి, విద్య, వైద్యం పేదల సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పి ఓ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి అభివృద్ధి కోసం తన వంతుగా ఆయన కృషి చేస్తున్నారు. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళ తప్ప అనే నినాదాన్ని నమ్ముకున్న లకావత్ హక్కుల సాధనలో పోరాటాలే శరణ్యం అంటున్నారు.

### విద్యార్థి దశ నుండే ఉద్యమాలకు శ్రీకారం

విద్యార్థి దశ నుండి ప్రజలు పడే కష్టాలను కళ్ళారా చూసి ఆ కష్టాలను తీర్చాలనే ఆలోచనతో పయనిస్తూ సిద్ధాంతాలను వదులుకోలేక, చదువులు శాశ్వతం కాదని, ప్రజా సంక్షేమమే శాశ్వతమని తలచి కలిసి పోరాటానికి సిద్ధమైయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రశ్నించేవాడు.పోరాటాలు, ఉద్యమాలు ప్రజల్లో సరికొత్త చైతన్యం తీసుకురావడానికి ఆయన ముందున్న దీశాలి. పనిలో కార్యదీక్షతతో క్రమ శిక్షణకు మారుపేరుగా, నిబద్ధతకు నిలువుటద్దం, పనిలో అంకిత భావంతో పనిస్తు ఉన్నారు. తను చేపట్టిన బాధ్యతను నిస్పక్షపాతంగా నిర్వర్తిస్తూ కొందరు మెచ్చుకున్నా, మరికొందరు నొచ్చుకున్నా అనుకున్న పనిని సాధించేందుకు కార్యసాధనతో ముందుకు నడిచే తత్వం అలవర్చుకున్నాడు. విద్యార్థి దశలో నే తాను ఎన్.సి.సి. క్యాడెట్ గా విద్యార్థి సంఘాల నాయకులుగా క్రమ శిక్షణ, నాయకత్వం లక్షణాలు సేవా బావాన్ని ఆ రోజుల్లోనే పెంపుంచుకొని ముందుకు సాగుతున్నారు. చిన్నతనములోనే పేద బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే బాధితుల పక్షాన పెద్దలను సైతం ప్రశ్నించేవాడు, పోరాటానికి సిద్ధపడేవాడు.తప్పుచేసే వారికి శిక్షపడేలా పోరాటం సైతం ఆయన చేసేవారు.ఏ సమస్య ఎదురైనా వెనకడుగు వేయకుండ ముందుకు నడిచేవాడు. ఎంతో ప్రజాధారణ పొంది చెరగని ముద్ర వేసారు. పేదవాడికి గూడు నిలువ నీడ కోసం కృషి చేయడమే ఆయన లక్ష్యంగా ఎన్నుకున్నారు. సమాజం కోసం ఏదో ఒకటి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన కావాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమ పార్టీలో 2003 నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమంలో కొనసాగారు. ఉద్యమాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.సమాజం హితం కోరి, నిస్వార్థ సేవకు నిదర్శనంగా బాసటగా నిలిచారు.





### లకావత్ వెంకటేశ్వర్లు ప్రస్తానం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంజనాపురం గ్రామం నకు చెందిన లకావత్ తార్య,సోనా దంపతులకు రెండవ సంతానమైన లకావత్ వెంకటేశ్వర్లు ఒకటవ తరగతి నుండి ప్రాథమిక విద్య అంజనాపురం లోనే కొనసాగింది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాల్వంచ మండలం కిన్నెరసాని రెసిడెన్షియల్ స్కూల్లో కొనసాగింది. ఇంటర్మీడియట్ బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ లో చదివారు.భద్రాచలంలో క్రాంతి ఐటిఐ స్కూల్ నందు ఐటిఐ కోర్సులను పూర్తి చేశారు. డిగ్రీ పాల్వంచలో పూర్తి చేశారు. టీచర్ వృత్తిలో స్థిరపడాలనే కోరిక తో బిఈడి చదివి యోగి వేమన యూనివర్సిటీ ద్వారా పట్టా పొందారు. విద్యార్థిగా చదువుకునే రోజుల్లోనే ఎస్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘంల్లో పనిచేస్తూ ఆనాడే స్కూల్లో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసిన ఘనత ఆయనదే అని పలువురు చెప్పుకుంటారు. ఒక సాధారణమైన మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన లకా వత్ వెంకటేశ్వర్లు పట్టుదలతో ఉన్నతమైన విద్యను అభ్యసించి చదువు పేదరికానికి అడ్డు కాదని నిరూపించారు. పేద ప్రజలకు సంక్షేమ అందజేయడమే తన వంతుగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక రకాల ప్రజా సంక్షేమపథకాలను ప్రజలకు చేరువయ్యే అందుకు ప్రజలకు,సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తూ అందుబాటులో ఉంటు పయనిస్తున్న విద్యావేత్త లకావత్తు వెంకటేశ్వర్లను ప్రజల అభినందిస్తున్నారు.

### సేవతోనే పరమార్థం

విద్యార్థి దశ నుండి వివిధ స్వచ్ఛంద సంస్థలలో పనిచేస్తూ, పదమూడు సార్లు రక్తదానం చేశారు. గ్రీన్ భద్రాద్రి, పి.ఆర్.ఓ గా, కోశాధికారిగా, రోటరీ క్లబ్ సభ్యులుగా, అనేక సేవా కార్యక్రమాలకు ముందుంటూ భద్రాచలంలో రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ మెంబర్‌గా కొనసాగుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, వృద్ధాశ్రయములలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం కాలుష్య నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి అనేక సేవా కార్యక్రమాలునిర్వహించారు.

### కరోనా కష్టకాలంలో..ప్రజలకు అండగా ..

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయములో కూడ లకావత్ వెంకటేశ్వర్లు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామంలోకి వెళ్లి తనకున్న పరిధిలోప్రజలకు నిత్య వసర వస్తువులు, మందులు పంపిణీ చేసి భయం గుప్పెట్లోఉన్న వారికి మనోధైర్యాన్ని కల్పించిన దిశాలి ఆయన. ఆపదలో ఉన్న వారికి కూడ తానున్నానంటూ సేవ కార్యక్రమాలు చేయడంలో కూడా కీలకపాత్ర పోషించారని,అనడంలో అతిశయో శక్తి కాదు. పేదల కోసం, అనాధలకు, అభాగ్యులకు ఆత్మబంధువుగా మారాడు. చిన్నప్పటి నుండే నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకొని బాల్య విద్యాభ్యాసం లోనే ది లీడర్ గా పేరు పొందాడు. తన భార్య, కుటుంబం అందిస్తున్న సంపూర్ణ సహకారంతో ఆయన అడుగులు సమాజ శ్రేయస్సు కోసమే కదిలాడు అంటున్నారు పలువురు. తనలో ని ఆలోచనలు కార్యరూపంగా మలుచుకొని పోరాటం చేసి సమాజ అభివృద్ధి కోసం పాటుపడుతున్న లకవత్ వెంకటేశ్వర్లకు ప్రజలు కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నారు.

# గిరిజనుల కుటుంబాలలో ఆనందాలను నింపుతున్న ..





మాట తప్పని మహా నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### 30 సంవత్సరాల పూసుకుంట గిరిజన కలకు సహకారం..

### మాట ఇస్తే మడమతిప్పని మహా మనిషి.. మంత్రి తుమ్మల..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – మారుమూల గిరిజన గొత్తి కోయల పూసుకుంట గ్రామంలో సౌకర్యాలు లేక అల్లాడుతున్న గిరిజన కుటుంబాలపై 30 సంవత్సరాల క్రితమే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చల్లని చూపు పడింది. ఆ ప్రాంతాన్ని ఎలాగైనా అభివృద్ధి చేయాలనే సంకల్పం నాటి నుంచే మొదలయ్యి ఆ ప్రాంత ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు,సదుపాయాలు కావాలో వారి నుండే తెలుసుకొని నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వారి జీవన విధానాలలో మార్పు కోసం తపించే ఏకైక నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూసుకుంట, కటుకూరు,గ్రామాలలోని గిరిజనులను పేరు పెట్టి పలకరించే చనువు.. ఏమి కావాలో చెప్పండి అనే ధైర్యం మంత్రి తుమ్మల గిరిజనుల పాలిట ఒక భరోసాగా నిలిచారు. ఆయన రాజకీయ ప్రస్థానం మొదటి నుండి మారుమూల గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేసి గిరిజనుల హృదయాలలో చిరస్థాయి ముద్రను వేసుకున్న ఏకైక నాయకుడు, రైతు బాంధవుడు తుమ్మల నాగేశ్వరావు. గిరిజన కుటుంబాలు ఆనందంగా జీవించటానికి ఎటువంటి ఆర్థిక వనరులు కావాలో వాటిని వారి వశం చేసి వారి కళ్ళల్లో ఆనందం చూడటమే ఆయన బలహీనతగా ఏర్పడింది. పూసుకుంట గ్రామంలోకి వెళ్లే రహదారి కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి ఎన్నో అడ్డంకులను ఆయన కాళ్లతో నెట్టుకుంటూ పూసుకుంట కట్కూరు ప్రజలకు రహదారి ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వాలను అధికారులను సైతం మెప్పించి ఆరు నూరైనా రోడ్డు వేయాల్సిందే అనే మొండి పట్టుదలతో ఇటీవల పూసుకుంట గ్రామాన్ని సందర్శించి అధికారులందరినీ ఒక తాటిపై తీసుకువచ్చి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ లను ప్రక్కన కూర్చోబెట్టుకొని ఆ ప్రాంత పరిస్థితులను వివరిస్తూ గిరిజనుల జీవనస్థితిగతులను చూపిస్తూ వారి జీవన విధానాలలో మార్పుల కోసం.. ఆర్థికంగా ఎదుగుదల కోసం వ్యవసాయ రంగంపై గురిపెట్టి భూమి ఉన్న ప్రతి రైతు పామాయిల్ పంట సాగులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పామాయిల్ సాగు చేసే విధానంలో గిరిజనులకు ఉన్న భూములను సాగు భూములుగా మార్చే క్రమంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి బోరులు వేయించి, డ్రిప్పులు అమర్చి, పామాయిల్ మొక్కలను కూడా ఉచితంగా అందించి పేద గిరిజనులను రైతులుగా మార్చాలని ఆయన దృఢ సంకల్పం, 30 ఏళ్లుగా ఎదురు చూస్తున్న గిరిజనుల కలసాకారం నేటికీ నిజమయింది. పూసుకుంటా కట్కూరు గ్రామ గిరిజనులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా వెంటనే చేయాలని కలెక్టర్ జితేష్ వి పటేల్ కు, పిఒ రాహుల్ కు తెలియపరిచి రోడ్డు విషయంలో అటవీ అధికారులతో చిన్నచిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ అధికారులను ఆయన స్టైల్ లో మెప్పించి ఇబ్బందులను తుంగలో తొక్కి రహదారి ఏర్పాటుకు సహకారం అందించాలని అధికారులను కోరారు. మాట ఇస్తే మడం తిప్పని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ఎంతోమంది గిరిజనుల జీవితాలలో వెలుగులు, నింపిన నాయకుడు గా ప్రజలందరికీ తెలిసిన నిజం. మాట ఇచ్చిన 15 రోజులలోనే 12 బోర్లు వేయడానికి శ్రీకారం చుట్టి గిరిజన కూలీలను రైతు చేసే దిశలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వేసిన బాటకు ఆ ప్రాంత గిరిజనులు జయహో జై తుమ్మల అంటూ ఈ ప్రాంత బిడ్డగా ఆయనకు ఆశీస్సులు అందజేస్తూ నేటి నుండి ఆనందంగా జీవనం సాగిస్తామనే నమ్మకంతో గిరిజనం ఆశిస్తున్నారు.

## సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)** – మణుగూరు పోలీసుల ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని అనుసంధానం చేస్తూ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ప్రారంభించారు. మొత్తం మణుగూరు పట్టణ వ్యాప్తంగా 92 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటన్నింటినీ అనుసంధానం చేసినట్లు తెలిపారు.ఈ కెమెరాలలో వాహనాల నెంబర్లను క్యాప్చర్ చేసే కెమెరాలను కూడా ఏర్పాటు చేయడమైనది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నిరోధించడంలో, ఛేదించటంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపార సముదాయాలు, గృహ యజమానులు, పరిశ్రమలు, ఇతర సంస్థల వారు వారి ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాలను అదుపు చేయడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. పోలీస్ శాఖలో నేరాలను అదుపు చేయడం కోసం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడంలో తెలంగాణ పోలీస్ శాఖ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. అనంతరం ఆయన మణుగూరు పోలీస్ స్టేషన్లో ఒక మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఎస్సై ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు....

## -రాష్ట్రం లో 6 గ్యారంటీలు అమలు అయ్యేనా.....

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

రైతుల్ని మోసం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అయినటువంటి బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రము లోని సి పి యమ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను రైతులను మభ్యపెట్టి మాయమాటలు చెప్పటమే తంతుగా పెట్టుకొని ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయక పోవడం దురదృష్టకరమన్నారు. అధికారం దక్కించుకోవడం కోసం అనేక నెరవేర్చలేని వాగ్దానాలు చేసి అధికార వచ్చిన తర్వాత ప్రజలకు మాయమాటలు చెప్పి సంపద సృష్టిస్తున్నాం ప్రజలకు పంచుతాం అని శంఖం ఊదుకుంటూ తిరుగుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి దేశానికి అన్నం పెట్టే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలు తప్పన ప్రభుత్వాలకు ఏ గతి పట్టిందో గతంలో మనమందరం చూశాం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని సంపద సృష్టిస్తున్న సంపద పంచుతున్నామని మీరు సంపద సృష్టించేది ఎప్పుడు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేది ఎప్పుడు అని ప్రశ్నించారు ఇప్పటికైనా స్పందించి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే



నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారం వచ్చిన సంవత్సరం గడిచిన గాని రెండు లక్షల రుణమాఫీ చేసామని చెప్పుకోవడం తప్ప పూర్తిస్థాయిలో ఎక్కడా కూడా రైతులకు న్యాయం చేయలేదని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పేదొకటి చేసేది మరొకటి అని మీ యొక్క నడవడికను మార్చుకోకపోతే పాలన విధానాలు సరిదిద్దుకోకపోతే రాబోయే కాలంలో ఉద్యమాలు ఉధృతం చేసి రైతులకు ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు నాన్నక కృష్ణమూర్తి బల్లి వీరయ్య గడ్డం రమణ అన్ని గ్రామాల శాఖ కార్యదర్శిలు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులుగా గజ్జి సూర్యనారాయణ నియామకం

## -నియామక పత్రాన్ని అందజేసిన ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులుగా గజ్జి సూర్య నారాయణ నియామకం జరిగింది. ఈ నియామక పత్రాన్ని ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయలు వీరభద్రం సూర్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన గజ్జి సూర్యనారాయణ మాట్లా డుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులుగా నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అదేవిధంగా రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు నా శాయ శక్తుల కష్టపడి పార్టీ అభ్యున్నతికి పనిచేసి, ఈ పదవికి వన్నెతెస్తానని నా వంతుగా నేను కృషి చేస్తానని తెలిపినారు.

# ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి

## -సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

## - గండగలపాడులో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ప్రారంభం

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

ప్రజల పక్షాన నికరంగా నిలబడి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించాలని, భవిష్య త్తులో నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని, సిపిఐ(ఎం) బలపడితేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని వైరా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగలపాడు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు. ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించి ఉద్యమాలను బలపరచాలని, భాగస్వాములు కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు



చేయాలని డిమాండ్ చేశారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణీ, శాఖ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, పార్టీ పట్టణ నాయకులు మల్లెంపాటి రామారావు, కామినేని రవి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, పల్లెబోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడాకారుడు రోహిత్‌ను సన్మానించిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచినందుకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందినించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికో ల్లాసము , ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్ఫూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు బద్దల శేఖర్ రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటయ్య, రాయల నాగ శంకర్, అంబడిపూడి వెంకటేశ్వర్లు,సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, తిరపయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ చార్జీలు పెంచకుండా పోషకాహారం ఎలా?: నిమ్మాటురి రామకృష్ణ




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శనివారం ఏఐటియుసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కూసుమంచి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికులు పిల్లలకు అన్నం వండి వడ్డించడమే కాక వారు కిరాణా షాపుల వద్ద అప్పులు తీసుకువచ్చి వడ్డించడం జరుగుతుందని కానీ బిల్లులు మాత్రం అరకొరగా వస్తున్నాయని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కోడిగుడ్ల బిల్లులను 9, 10తరగతుల బిల్లులను అల్పాహార బిల్లులను రాగి జావా తయారు చేసినందుకు గ్యాస్ బిల్లలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా పోషక ఆహారం ఎలా పెట్టాలని, మెనూ ఛార్జీలను ప్రతి విద్యార్థికి 30 రూపాయలకు పెంచాలని కోడిగుడ్లను ప్రభుత్వమే ఇవ్వాలని, వంటగ్యాస్, వంట పాత్రలు ప్రభుత్వమే ప్రభుత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ తదితర సమస్యలను పరిష్కరించాలని, సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణకుమారి, నందిని, లక్ష్మి, సునీత, శాంతమ్మ, నిర్మల, సుగుణ, పార్వతి, మల్లమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన పదిలక్షలసి.సి రోడ్లకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మాజీ ఎంపిపి కోపూరి పూర్ణయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవింద రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్, సొసైటీ డైరెక్టర్ ఆళ్ళ శ్రీనివాసరావు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్రి ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

**-లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి**
**-ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు**
**-వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం, -సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు**
**-దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని, -విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు .బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యేడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని



దుయ్యబట్టారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.

**100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా , వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీనియర్ ఖో ఖో జిల్లా జట్ల ఎంపిక





**కల్లూరు జనవరి04(సూర్య న్యూస్):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్ ఖో ఖో క్రీడాకారులు (మహిళలు పురుషులు) శనివారం కల్లూరు మినీ స్టేడియం గ్రౌండ్ లో మహిళలు 50 మంది, పురుషులు 50 మంది క్రీడాకారులు పాల్గొని హెూరాహెూరీ పోటీ జరిగాయి. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన క్రీడాకారులు ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. మహిళల నుండి 18 మందిని, పురుషుల నుండి 18 మందిని ఎంపిక చేశారు. జనవరి 8, 9, 10తేదీలలో వరంగల్ జిల్లా గీసుకొండ నందు జరుగు తెలంగాణ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలను కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల , మినీ స్టేడియం గ్రౌండ్ ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లా నందు ఉన్నటువంటి ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు పాల్గొని మహిళలు మరియు పురుషుల జట్లను ఎంపిక చేశారు.పోటీల్లో పాల్గొనటానికి వచ్చిన వంద మంది క్రీడాకారులకు స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ వారు భోజన వసతి, క్రీడా దుస్తులు అందించటం జరిగినది. ఈ ఎంపికలు నిర్వహణ బాధ్యతను ఖమ్మం జిల్లా కోక అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి రాఘవయ్య, కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత , వరకా రామారావు, పిడి బీమా, ఎస్ ప్రసాద్, సమ్మయ్య, సాంబశివరెడ్డి, పాపారావు ,రమేష్ , మహిళా వ్యాయామం దర్శకులు గుంటుపల్లి రమాదేవి, శ్వేత ,పద్మ ,త్రివేణి విజయ ,సునీత తరితరులు పాల్గొన్నారు.

# యుటిఫ్ బృందానికి ఘనస్వాగతం...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
కాకినాడలో జరగబోవు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( UTF )సర్వోత్సవాలు కార్యక్రమానికి జాతరగా వెళుతున్న నల్లగొండ, ఖమ్మం బృందాలకు ఆ సంఘం మండల కమిటి శనివారం ఘనస్వాగతం పలికారు.యూటీఎఫ్ సంఘంగా 1974 లో ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా స్వర్ణోత్సవాలు 5,6,7,8తేదీలలో కాకినాడలో నిర్వహించే ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాద్యాయ పెడరేషన్ నుండి హైదరాబాద్ ,నల్గొండ,మరియు ఖమ్మం జిల్లా మూడు జాతలు గా బయలుదేరినారు. ఈ కార్యక్రమంలో UTF రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావా రవి,బి వెంకట్ రాష్ట్ర బాధ్యులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్,వి రాంబాబు , నల్గొండ , హైదరాబాద్ బాధ్యులు కొణిజర్ల మండల శాఖ బాధ్యులు చిలుకూరి. వీరస్వామి,ప్రసాదరావు తదితరులు స్వాగతం పలికిన ఉన్నారు.

# మానవత్వానికి మరో పేరు గుత్తా వెంకటేశ్వర్లు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 4 రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో గత 8 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ గ్రామంలో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్న గుత్తా వెంకటేశ్వర్లు. ఈమధ్యనే స్వర్గస్తులైన గాడిచర్ల రజిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించిన ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మరియు చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఇంకా ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తోపాటు గ్రామ పెద్దలు మాజీ వార్డ్ నెంబర్లు పాల్గొనడం జరిగింది ఎప్పుడు సహాయంకి ముందుండే గుత్తా వెంకటేశ్వర్లు వారి సేవలను గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది

# కోయచలక గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 4 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో కోయ చలక గ్రామానికి చెందిన బస్వాజి నాగమ్మ 34000 రు. నాయిని అపర్ణ 7500 రూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, మాదంశెట్టి హనుమంతరావు తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు

# కేజీబీవీ పాఠశాలలో కరువైన విద్యాబోధన

- సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి
- కేజీబీవీ లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా సమయానుకూలంగా విద్యను అందించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
కేజీబీవీ పాఠశాలలో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెతో విద్యాబోధన కరువైందని, వెంటనే ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించి కేజీబీవీ లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా సమయానుకూలంగా విద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నగర నాయకులు వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాబోధన కరువైందని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వారి డిమాండ్లకు పరిష్కారం చూపి కేజీబీవీ పాఠశాలలో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో డబ్బు కట్టి చదువించుకోలేకనే కేజీబీవీ పాఠశాలలో తల్లిదండ్రులు తమ విద్యార్థులను చేరుస్తున్నారని అన్నారు. ఏదో తాత్కాలిక పద్ధతిలో ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపి పాఠాలు చెప్పిస్తున్నారు కానీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అందించడంలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు ఎస్ఎఫ్ఐ ప్రత్యక్ష పోరాటాలకు దిగుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు ఉదయ్, మనోజ్, త్రినాథ్, పూజ, సింధు, స్వాతి, నేహ, మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# "ఉమ్రా" యాత్రికునికి సన్మానం





వైరాసూర్యమేజర్ న్యూస్ః-
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ షేక్ వలీ జాన్ "ఉమ్రా" వెళుతున్న సందర్భంగా వారికి వైరా మత పెద్దలు మసీదు బాధ్యులు మసీదు లో ఆయనకు ఘనముగా సన్మానించడం జరిగినది. మౌలానా మాట్లాడుతూ స్తోమత గల ప్రతి ముస్లిం "హజ్" ఉమ్రా "చేయటం పరిపాటి అన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ సొందు సాహెబ్. షేక్ మీరా. షేక్ రసూల్. రహిమాన్. షేక్ మీరా. ( కొండ) షేక్ బాబా. సయ్యద్ అతావుల్లా. గౌసుద్దీన్. రంజాన్. నబి. జమాల్ సాహెబ్. రఫీ.తదితరులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు

-అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన

ఖమ్మం (సూర్య బ్యూరో):



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వర్లురావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని..అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉతేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన లింగాల రవికుమార్



ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లిం గాల రవికుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల లింగాల రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు

## ఈనాడు కబడ్డీ ఛాంపియన్స్ గా ఎస్.జెకె.ఎమ్ కళాశాల



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న ఈనాడు ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా శనివారం జరిగిన కబడ్డీ విభాగం సందు ఎర్రుపాలెం ఎస్ జె కె యం జూనియర్ కాలేజీ విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శనివారం వైరా,సత్తుపల్లి, ఖమ్మం జట్ల మీద హోరాహోరీగా తలపడి గెలుపొంది. మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.కోచ్ గోపిని,విద్యార్థులను కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణ రెడ్డి, మేనేజ్మెంట్ సభ్యులు నాగిరెడ్డి సౌజన్య, శ్యాంప్రసాద్, నాగేశ్వరరావు,సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం.



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-
మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవసమితి ఆధ్వర్యంలో జమలాపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి దుర్గాప్రసాద్-శివకుమారి దంపతుల వితరణతో జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దాతల వితరణతో ప్రతి రోజూ ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు సేవసమితి సభ్యులు తెలిపారు. శనివారం జమలాపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి దుర్గాప్రసాద్ శివకుమారి దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.దాతలు సహకరిస్తే ప్రతి రోజూ ఆలయానికి వచ్చేభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,అన్న దానం చేయటం వల్ల వెంకటేశ్వరస్వామిఆశీస్సులు వారి కుటుంబాలపై వుంటాయని సేవసమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాదు, కార్యదర్శి ఎల్విన్నారాయణ రెడ్డి,కోశాధికారి వీరమాచనేని వెంకటకృష్ణ,మాజీ ఈవో అల్లూరువిష్ణుమూర్తి, కాకుమానులీలాకృష్ణ, చొప్పవరపు శ్రీనివాసరావు, భక్తులు,శ్రీ వెంకటేశ్వర సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంలో వైరా స్టడీ సర్కిల్ కృషి

**-మాజీ ఎంపీపీ బొంతు సమత**



వైరాసూర్యమేజర్ న్యూస్:-

పుస్తక పఠనం లో వైరా స్టడీ సర్కిల్ అరుదైన కృషి 2010 జనవరి 3 నుంచి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా ఉదయం 6:30 నుంచి 9గంటల వరకు సమిష్టి అధ్యయనం 15 సంవత్సరాలు,780 ఆదివారాలు పూర్తి స్టడీ సర్కిల్ కన్వీనర్, మాజీ ఎంపిపి బొంతు సమత వైరా:- పుస్తక పఠనం లో వైరా స్టడీ సర్కిల్ అరుదైన కృషి కొనసాగిస్తుంది అని స్టడీ సర్కిల్ కన్వీనర్ వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత అన్నారు.వైరా స్టడీ సర్కిల్ 2010 జనవరి 3 చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి రోజున ప్రారంభం అయి ఆదివారం అధ్యయనం పేరుతో ప్రతి ఆదివారం 15 సంవత్సరాల నుంచి 780 ఆదివారాలు క్రమం తప్పకుండా ఉదయం 6:30 గంటల నుంచి 9 గంటల వరకు సమకాలీన రాజకీయ అంశాల తోపాటు, ఎంపిక చేయబడిన పుస్తకాలు భారత జాతీయోద్యమచరిత్ర , భారతీయ తత్వశాస్త్రం, రామాయణం, గీత, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, భారత రాజ్యాంగం, ప్రపంచ మహనీయులు జీవితచరిత్రలు, అనేక సాహిత్య సాంస్కృతిక పుస్తకాలు అధ్యయనం చేయడం జరిగింది అన్నారు. అధ్యయనం కాలక్షేపం, కుతూహలం కోసం కాకుండా సమాజ మార్పు కోసం ఉపయోగపడాలనే సంకల్పం తో నిర్వహిస్తు, జనవరి 5న 16 సంవత్సరం లోకి అడుగు పెట్టుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఉంటుంద న్నారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి...

**-కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి**

ఖమ్మం (సూర్య బ్యూరో):

కార్మికుల పిల్లలు, కార్మికులు ఉపకార వేతనాలు కొరకు ఫిబ్రవరి 15 లోగా దరఖాస్తు చేయాలని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ కె. విజయ భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ఇతర ట్రస్ట్ లలో పనిచేయుచున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఐ.టి.ఐ. కోర్సు ఉత్తీర్ణులైన వారికి వెయ్యి రూపాయలు, పాలిటెక్నిక్ కోర్సుకు 1500 రూపాయలు, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బి.ఎస్.సి., బి.సి.ఏ., ఎం.సి. ఏ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.బి.ఏ., యం.బి.ఏ., డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ కోర్సు ఉత్తీర్ణులైన వారికి రెండు వేల రూపాయలు ఉపకార వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని కె. విజయ భాస్కర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## జనవరి 11 నుంచి 17 వరకు టి.సి.సి. పరీక్షల నిర్వహణ......

**-జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**

ఖమ్మం (సూర్య బ్యూరో):

జనవరి 11 నుంచి 17 వరకు డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ (టి.సి.సి.) కేటగిరీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష హాల్ టికెట్స్ పరీక్షకు కొద్దిరోజుల ముందు నుంచి వెబ్సైట్ నుంచి పొందాలని, అభ్యర్థులు తమ హాల్ టికెట్, పరీక్షల ఇతర వివరాలకు వెబ్ సైట్ www.bse.telangana.gov.in ను చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన



వైరా టౌన్(సూర్య న్యూస్):-

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసోత్సవాలు సందర్భంగా వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ శనివారం వైరాలోని మధు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనాలు ఏ విధంగా నడపాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు ఏ విధంగా ఉండాలి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, అతివేగం ప్రమాదకరం అనే అంశాలపై వరప్రసాద్ వారికి వివరించారు, ఈ కార్యక్రమంలో మధు పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాక జాతాలకు ఖమ్మంలో ఘన స్వాగతం





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఈనెల 5 నుండి 8 వరకు కాకినాడలో జరుగు యుటి ఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయు లకు పిలుపు యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. యుటియఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు ఈనెల 5 నుండి 8 వరకు కాకినాడలో జరుగుతున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో రెండవ మహాసభ ఖమ్మంలో, తొమ్మిదవ మహాసభ హైదరాబాద్ లో, పదకొండవ మహాసభ నల్గొండ నందు జరిగాయని ఈ మూడు మహాసభల పతాకాలను జాతాలో కాకినాడ తీసుకెళ్తున్నామని టియస్ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ.రవి, ఎ.వెంకటే తెలియజేశారు. శనివారం స్థానిక మంచి కంటి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రెస్ మీట్ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అధ్యయనం ,అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యా లుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా యుటిఎఫ్ పయనిస్తున్న దని, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని, అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని, విద్యా కమిషన్ ద్వారా విద్యా రంగంలో అవసరమైన మార్పులు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరొకసారి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

**జాతాకు ఘన స్వాగతం పలికిన యుటియఫ్ శ్రేణులు**

హైదరాబాద్, నల్గొండ జాతాలకు వరంగల్ క్రాస్ రోడ్ దగ్గర జిల్లా యుటియఫ్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ర్యాలీగా ఖమ్మం నగరంలోనికి జాతా ప్రవేశించనైనది. అనంతరం ఖమ్మం జిల్లా జాతాను కలుపుకొని వైరా, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి మీదుగా పతాక జాతా వెళ్ళింది. ఆయా సెంటర్ల వద్ద ఉపాధ్యాయులు ఘనమైన స్వాగతం పలికారు. సీనియర్ నాయకులు జియావుద్దీన్ జెండా ఊపి జిల్లా జాతాను ప్రారంభించారు. ఈ జాతాలో టియస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు,జి.వి. నాగమల్లేశ్వరరావు, బి.వెంకన్న , షమి, రాంబాబు, రాందాస్, ఉద్దండ్, సురేష్, నాగేశ్వరరావు, సుధాకర్, నవీన్ కుమార్, అరవింద్, శ్రీనివాసరావు, గురవయ్య, శచేంద్రబాబు సీనియర్ నాయకులు బి నరసింహారావు, రాజశేఖర్, వీరబాబు, కల్యాణం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భోపాల్లో జాతీయస్థాయి సైన్స్ కాంగ్రెస్ సదస్సు..



ఖమ్మం (సూర్య బ్యూరో):

31వ సైన్స్ కాంగ్రెస్ జాతీయ స్థాయి సదస్సు మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశంలోని అన్నిరాష్ట్రాల నుండి జాతీయ స్థాయికి ఎంపికైన బాల శాస్త్రవేత్త లు వారిప్రాజెక్టులను ప్రదర్శం చేందుకు రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంనుండి 12మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి డార్విన్ బాలాజీ తను చేసిన సొల్యూషన్స్ టు ద కన్వర్జేషన్ ఆఫ్ బయో డైవర్సిటీ ఫ్రమ్ ద గ్రానైట్ ఎగ్జాక్టర్స్ ప్రాజెక్టు ను ప్రదర్శిస్తున్నాడు. మధ్యప్రదేశ్ముఖ్య మంత్రి మోహనియాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయనవిద్యార్థి దశ నుంచే ఈ విధంగా పరిశోధనలు చేసి ప్రాజెక్టులనుప్రదర్శించేందుకు రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. రాబోవుకాలంలో దేశ ప్రజల అవసరాలు, అభివృద్ధి, ప్రాధాన్యంగా శాస్త్రసాంకేతిక రంగాల్లో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్రం కో ఆర్డినేటర్ సాంబశివ రెడ్డి, అకడమిక్కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, నితీష్, శాంతి, రాంగోపాల్రెడ్డి, శ్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవండి:-నరసింహారావు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

ప్రతి విద్యార్థి విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పినపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అన్నారు. శనివారం శాంతినగర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సాంఘిక శాస్త్ర జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పరీక్షల్లో పాల్గొన్న పినపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న షేక్ ఆసిఫ్ మూడో స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షకు ఎంపికైనాడు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలలు నిలదొక్కుకోవాలంటే ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉమ్మడిగా కృషిచేసి మంచి ఫలితాలను సాధించాలని ఆయన కోరారు.అనంతరం రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైన షేక్ ఆసిఫ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

## మహా అన్న దాన కార్యక్రమం ప్రారంభించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం (సూర్య బ్యూరో):

కూసుమంచి మండలం ధర్మతండా లో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి మాలధారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

## దిశ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

**-మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం బాబురావు పెట్రోల్ బంక్ పక్క సందులో ఉన్న దిశ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 2025వ సంవత్సరం క్యాలెండర్ ను ఇల్లందు మాజీ శాసనసభ్యులు శ్రీ గుమ్మడి నరసయ్య ఆవిష్కరించారు . అనంతరం హాస్పిటల్ ను సందర్శించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో దిశ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ క్రాంతి రణదేవ్ , ప్రముఖ న్యాయవాది మేకల సుగుణ రావు , నాగేశ్వరరావు , రమేష్ , రాకేష్ , అనిల్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా శ్రీ గుమ్మడి నరసయ్య ను ఘనంగా శాలువాతో సత్కరించారు .

# యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహించాలి : డాక్టర్ భద్ర పిలుపు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంలోని బొజ్జయిగూడెం గ్రామంలో స్థానిక యంగ్ తరంగ్ యువత ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా శనివారం ప్రారంభమయ్యాయి. ఈ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ భద్ర విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు. 20 సంవత్సరాల క్రితం గ్రామస్థాయిలో ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాలు నేడు రాష్ట్ర స్థాయికి ఎదగడం ఈ జిల్లా స్థాయి పోటీలకు 40 నుంచి 60 టీములు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దేశంలో ఉన్న యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర రాష్ట్ర ప్రజాప్రతినిధులు అధికారులు ప్రాథమిక స్థాయి పాఠశాలల నుండి బాల బాలికలను క్రీడారంగం వైపు ప్రోత్సహించాలని భద్ర అన్నారు. దీని మూలంగా శారీరకంగా మానసికంగా దేశంలో యువత దృఢంగా తయారవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు గంగాధరని శంకర్ చారి ని ఈ సందర్భంగా భద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం సభ్యులు ఉపేందర్, నవీన్, బిక్షపతి, శివదాసు, గోపాల్, నాయుడు, సదానంద చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో ఫిట్ మీటింగ్ సమావేశం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కోయగూడెం ఉపరితల గనిలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో ఫిట్ మీటింగ్ సమావేశం నిర్వహించినట్లు ఆ సంఘం యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోచిగుండ సత్యనారాయణ, బ్రాంచ్ సెక్రటరీ భూక్య నాగేశ్వరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ త్యాగరాజులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఐ ఎన్ టి యు సి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ యూనియన్ ముందుకు వెళుతుందన్నారు. అదేవిధంగా కార్మికులకు 250 గజాలతో సొంత ఇంటి కల గురించి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నిరంతరం మంత్రులతో చర్చించడం జరుగుతుందన్నారు. లాభాల వాటా గురించి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం తో మాట్లాడి కార్మికులకు మెరుగైన లాభాల వాటాను ఇప్పించడంలో ఐఎన్టీయూసీ కీలకపాత్ర వహించారని తెలిపారు. కోయగూడెం ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్ ను యూనియన్ ఆధ్వర్యంలో కలిసి కార్మికుల సమస్యల గురించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. అనంతరం నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐఎన్ టియుసి ఆర్గానైజింగ్ సెక్రటరీ రామారావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బాసు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, షిఫ్ట్ ఇన్ చార్జీలు, క్లబ్ సెక్రటరీలు, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## స్కూలుకు వెళ్లమని తల్లిదండ్రులు మందలించారని విద్యార్థి ఆత్మహత్య

### ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి విద్యార్థి మృతి



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తల్లిదండ్రులు హాస్టల్ కి వెళ్లి మంచిగా చదువుకోమని కొడుకును మందలించడంతో విద్యార్థి ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండల పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం బాల్య తండ గ్రామానికి చెందిన లావుడియా వీరన్న, జ్యోతి, దంపతుల పెద్ద కుమారుడు లావుడియా శంకు చరణ్(17) జూలూరుపాడు లోని ప్రభుత్వ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. అదే గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నాడు. గత నెల 27వ తేదీన నూతన సంవత్సరం వస్తుందని హాస్టల్ నుంచి ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన కొడుకు వారం రోజులు అవుతున్న తిరిగి హాస్టల్ కు వెళ్లకపోవడంతో 3వ తేదీన తల్లిదండ్రులు, తాతయ్య, హాస్టల్ కి వెళ్లి చదువుకోవాలని మందలించారు. అనంతరం వారు వ్యవసాయ పనులకు వెళ్లారు. కుటుంబ సభ్యులు మందలించారని మనస్థాపనతో ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి తిరిగి హాస్టల్ కి వెళ్ళాడు. హాస్టల్ వద్దకు వెళ్ళగానే గేటు వద్ద స్పృహ కోల్పోయి కింద పడిపోయాడు. అది గమనించిన వాచ్ మెన్ వెంటనే విద్యార్థిని జూలూరుపాడు హాస్పిటల్ కి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించడంతో కొత్తగూడెం లోని ఓ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయినా కూడా విద్యార్థి పరిస్థితి మరింత విషమించడంతో ఖమ్మం తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న క్రమంలో 4వ తేదీన ఒంటిగంట సమయంలో విద్యార్థి మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యార్థి తండ్రి వీరన్న, ఫిర్యాదు మేరకు చంద్రుగొండ ఎస్సై ఎస్ పాపయ్య కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# 35 వార్డ్‌లో ఆరోగ్యం పట్ల పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న కౌన్సిలర్ బండారి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డ్‌లోని సూర్య ప్యాలెస్ అంగన్వాడి సెంటర్ లో అర్బన్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడు నెల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక్కరికీ 16 గుడ్లు, బాలమృతం పంపిణీ చేసారు. పిల్లల తల్లులకు ఆరోగ్యం, పోషకాహారం ,బాల్య అభివృద్ధి, పారిశుద్ధ్యం పట్ల అవగాహన కల్పించారు. బండారి మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సానిటేషన్ న్యూట్రిషన్ డే కార్యక్రమం 2007నుండి దేశవ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ప్రధాన కార్యక్రమాల ద్వారా సమాజానికి నివారణ , అభివృద్ధి సేవలు అందించడానికి ఇది ఒక వేదికని తెలిపారు. అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ షబానా హెల్పర్ సరిత ఐడిఓసి హబ్ సాహితి ,జహీదా,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# గుండాల మండల అభివృద్ధిలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

### పెండింగ్‌లో ఉన్న గుండాల, మణుగూరు రహదారిని పరిశీలించిన సిపిఎం జిల్లా నాయకత్వం






**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ ప్రాంతమైన గుండాల మండల అభివృద్ధి లో ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని మైదాన ప్రాంతాలకు దీటుగా ఉండాల మండలాన్ని అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం గుండాల మండలంలో ఆయన పర్యటించి గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న గుండాల,మణుగూరు రహదారిని ఆయన పరిశీలించారు. అనంతరం గుండాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండాల మండలంలో ప్రజలు సమస్యలతో సతమతమవు తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉండటానికి పాలకవర్గాల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. గుండాలలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రెవెన్యూ, ప్రభుత్వ, పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని,కో ఆపరేటివ్ బ్యాంకు లో అడంగల్ పహాని తో ఇచ్చిన రుణాలు రీ షెడ్యూల్ చేయాలని, అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కిన్నెరసాని వాగుపై చిన్న వెంకటాపురం వద్ద ప్రాజెక్టు నిర్మించడం వల్ల మండలం లో ఉన్న సాగు భూములన్నింటికీ రెండు పంటలు పండేంత సాగునీరు అందుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. మండల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్,తోలెం గోపి,దుగ్గి రామ్మూర్తి, బొమ్మల కనకరాజు,ఎరెం రమేష్, గడ్డం క్రిష్ణ, ముసలి రామకృష్ణ, కల్తీ శేఖర్, సుశీల, పార్వతి, కల్తీ సమ్మయ్య,తోలెం సత్యం పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వలస ఆదివాసి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం





### పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పినపాక మండలం పిట్టతోగు గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎస్పీ, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ప్రముఖ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు పలు రకాల రక్త పరీక్షలు జరిపి సిబ్బందికి అవసరమైన వైద్య సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలతోనే వాటికి దూరంగా ఉండొచ్చని వైద్యులు సూచించారు. వ్యాధుల కాలంలో టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు సోకినపుడు తీసుకునే ఆహారం విషయంలో పూర్తిస్థాయి జాగ్రత్తలు తీసుకోవాలాన్నారు. చిన్నసమస్య వచ్చినా వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్స పొందాలన్నారు. రోగాలు సోకినపుడు మాంసాహారాలను దూరంగా ఉండాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలోని యువత, పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. మావోయిస్టులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని ఆదివాసి ప్రజలను కనీస సౌకర్యాలకు దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టులకు మనుగడ లేక మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని తెలియజేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని తెలియ జేశారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్లను, విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఎడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రాజ్ కుమార్, రాజేందర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి విద్య సంస్థలు 'టీచర్స్ యాప్' ఇన్‌స్టాలేషన్ చేసుకోవాలి

### ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు, బాలికలా జూనియర్ కళాశాలా అధ్యాపకులు, విద్యా మంత్రిత్వ శాఖ 'టీచర్స్ యాప్' ఇన్‌స్టాలేషన్ చేసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.టీచర్ యాప్ అనేది అధ్యాపకుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఉచిత, వినియోగదారు, కేంద్రీకృత ప్లాట్‌ఫారమ్ అని అన్నారు. బోధనా పద్ధతులను మెరుగుపరచడానికి, విద్యార్థుల నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి. భవిష్యత్తు, సన్నద్ధమైన అభ్యాస వాతావరణాలకు మద్దతు ఇవ్వడానికి ఆచరణాత్మక సాధనాలతో ఆధునిక సాంకేతికతను మిళితం చేస్తుందన్నారు. వెబ్, ఐఓఎస్, ఆండ్రాయిడ్ ద్వారా యాక్సెస్ చేయగలిగిన ఈ యాప్ ఉపాధ్యాయులకు కోర్సులు, లెర్నింగ్ బైట్‌లు, షార్ట్ వీడియోలు, పాడ్‌క్యాస్ట్‌లు మరియు వెబ్‌నార్లతో సహా 260 గంటల కంటే ఎక్కువ క్యూరేటెడ్ కంటెంట్‌కు లేకుండా యాక్సెస్‌ను అందిస్తుందని తెలిపారు.ప్రాజెక్ట్ ఆధారిత కార్యకలాపాలు, వర్క్‌షీట్‌లు, లెసన్ ప్లాన్‌లు మరియు క్వశ్చన్ బ్యాంక్‌లు వంటి 900 గంటల వనరులను అందించే టీచింగ్ కిట్‌లు దాని ప్రత్యేక లక్షణాలలో ఒకటి అని అన్నారు. యాప్ లైవ్ ఎక్స్‌పర్ట్ సెషన్‌లు,కమ్యూనిటీ-ఆధారిత కంటెంట్‌ను కూడా హోస్ట్ చేస్తుందని, ఇది దేశవ్యాప్తంగా విద్యావేత్తల నుండి ప్రభావవంతమైన కథనాలను హైలైట్ చేస్తుందని తెలిపారు.

## ఖమ్మం డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర్లు పర్యటన



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు పినపాక మండలం లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు పిఎసి యస్ పినపాక చైర్మన్ రవి శేఖర వర్మ, సెక్రెటరీ, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. సిబ్బంది నుండి సొసైటీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవి శేఖర్ వర్మ సొసైటీ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ , కరకగూడెంలో గోదాం నిర్మాణమునకు అనుమతి ఇవ్వవలసింది గా వినతి పత్రాలను అందించారు . పునర్విభజనలో భాగంగా పాక్స్ పినపాక(సొసైటీ) మూడు భాగాలుగా చేయుటకు తీర్మానించి పంపించడం జరిగినదని ఆయనకు తెలియజేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ సీఈఓ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు లూయి బ్రెయిలీ

### జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** అంధుల కోసం ఒక లిపిని కనుగొని లూయిస్ బ్రెయిలీ ఆదర్శంగా నిలిచారని మహిళ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా అన్నారు. శనివారం మహిళ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలను స్థానిక జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా పాల్గొని, మాట్లాడారు. లుయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ ఆయన అంధులకు అందించిన సేవను కొనియాడారు. ముఖ్యంగా అంధుల కోసం లిపిని కనుగొని, ఆదర్శంగా నిలిచారన్నారు. లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజును బ్రెయిలీ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. బాల్యంలో ప్రమాద వశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన నాల్గో ఏటనే పూర్తిగా అంధుడయ్యాడని తెలిపారు. మన దేశం బ్రెయిలీ గౌరవార్థం రెండు రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని అన్నారు. అంధులకు విద్యాదానం చేసిన మహనీయుడు బ్రెయిలీ ఎప్పటికీ చిరస్మరణీయుడన్నారు. బెయిలీ తన 43వ ఏట మరణించాడని తెలిపారు.బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతో మంది అంధులు వివిధ రంగాలలో ప్రతిభ చూపించి ఆదర్శవంతులుగా తీర్చిదిద్దబడ్డారని, స్థిర పడ్డారని ఆమె కొనియాడారు. అనంతరం అంధులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లైండ్ అసోసియేషన్స్ సభ్యులు నరేందర్, బాలకృష్ణ, రమణయ్య, కిరణ్, ఉపేంద్ర, బిందు, అంధుల జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సఖి సిబ్బంది, హబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ రక్షనే... మీ కుటుంబ రక్షణ

### హెల్మెట్ లేకుండా వాహనం నడపకండి

### రోడ్డు భద్రత వారోత్సవాల్లో డిఎస్పి చంద్రబాను సిఐ బత్తుల సత్యనారాయణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడపవద్దని, మీ రక్షనే మీ కుటుంబ సభ్యుల రక్షణ అని ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ఈ మధ్యకాలంలో నడిపి ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలను వెల్లడిస్తూ, ఇంకెవరు అలా చేయకూడదని చెప్పారు. హెల్మెట్ అన్నది మన ప్రాణ రక్షణకేనని,నిర్లక్ష్యం చేస్తే మన ప్రాణాలకే ముప్పు వాటిళ్ళుతుందన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు డ్రెస్ కోడ్ మైంటైన్ చేయాలని, ప్రతి ఒక్కరు వాహనదారుడు లైసెన్స్‌ను కలిగి ఉండాలన్నారు.ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను నెల రోజులపాటు జరుపుకుంటామని, ప్రతిరోజు ఒక అంశాన్ని తీసుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తామని డిఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల్ మీరా పటాన్, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర ఈ వాహనదారులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ కృషి ఫలితమే క్యాజువల్ లీవ్స్ మంజూరు

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** నూతనంగా రిక్రూట్ అయిన జూనియర్ అసిస్టెంట్ లకు 2023 సం గాను 11 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయటం కోసం కృషి చేసిన ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను శనివారం జూనియర్ అసిస్టెంట్స్ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు. కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజాక్ మాట్లాడుతూ సింగరేణి లో నోటిఫికేషన్ 02/2022 ద్వారా రిక్రూట్ కాబడిన 176 జూనియర్ అసిస్టెంట్‌లు 2023 డిసెంబర్ 18, న విధులలో చేరితే కొన్ని కారణాల వల్ల వారి విధి నిర్వహణ తాత్కాలికంగా ఆపి మరల వారిని 05 ఫెబ్రవరి 2024 విధులను పునఃప్రారంభించారని తెలిపారు. కాగా వీరికి 15 సిక్ లీవ్లు అదే నెలలో జమ కాగా వారికి రావాల్సిన 11 సీఎల్ జమకాలేదు ఈ విషయం తెలిసిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి వారికి రావాల్సిన 11 సీఎల్ లను ఇప్పించడం జరిగిందన్నారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం శాలెం రాజు, జిఎం పర్సనల్ కవిత నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ , ఏరియా పర్సనల్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి, కొత్తగూడెం ఏరియా లో ఉన్నటువంటి జూనియర్ అసిస్టెన్స్, జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ సాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జూనియర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలిపిన హుస్సేన్



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) -** హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని వారి నీవాసంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు, తెలంగాణా ప్రైవేట్ కార్మికుల సంఘం స్టేట్ సెక్రటరీ జనరల్ ఎండీ హుస్సేన్ శనివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదురుకుంటున్న సమస్యలను ఎమ్మెల్సీ కి వివరించారు. కవిత మాట్లాడుతూ తాను సింగరేణి బొగ్గు బావులు, బతుకమ్మ, దుమ్ముగూడం,ప్రతి కార్యక్రమం లో తోడుగా హుస్సేన్ వుండే వాడని గుర్తు చేసారు.

## వరల్డ్ కంజ్యూమర్ రైట్స్ డబ్ల్యూసిఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నియామకం

### జిల్లా చైర్మన్‌గా సారిక లింగయ్య, వైస్, డిప్యూటీ చైర్మన్స్‌గా చెట్టిపల్లి దామెదార్, మీట్టపల్లి గోపి నియామకం...



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** హైదరాబాద్ లోని డబ్ల్యూ సి ఆర్ జాతీయ కార్యాలయం లో డబ్ల్యూ సి ఆర్ (వ్యవస్థక) ఫౌండర్ జాతీయ చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా ఇట్టి నియామక పత్రాన్ని వరల్డ్ కంజ్యూమర్ రైట్స్ డబ్ల్యూ సి ఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నియామకం జరిగింది. జిల్లా చైర్మన్ గా సారిక లింగయ్య, డిప్యూటీ చైర్మన్ గా చెట్టిపల్లి దామోదర్, మీట్టపల్లి గోపి లు నియమితులయ్యారు. వారికీ కంజ్యూమర్ రైట్స్ నియామక పత్రాన్ని అందింజేసారు. డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వినియోగ దారుల హక్కుల కోసం, వస్తు సేవల నాన్యత ప్రమాణలను కాపాడటం కోసం ఎక్కడ వినియోగ దారుడు ఎక్కడ మోసపోకుండా వారికీ అన్ని విధాలుగా వినియోగదారులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వం కీ ప్రజలకు మధ్యన వారధి ల డబ్ల్యూసివరల్డ్ కన్స్యూమర్ రైడ్స్ పని చేస్తుందని, ఎలాంటి అవకాతవకలు జరిగిన ప్రభుత్వ యంత్రాంగం కీ తెలియజేసి వినీయోగదారులను కాపాడుకుంటుందనీ తెలియజేసారు, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందనీ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ సి ఆర్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చింత కింద మహేంద్ర గౌడ్, తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ సత్యదేవ్, జిహెచ్ఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని అలవర్చుకుందాం



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)-** మన సంపాదనలో కొంత భాగాన్ని తీసి అభాగ్యులు, అనాధల కోసం వెచ్చించడం వల్ల మనకు దేవుడు అంతకుమించి ధనాన్ని ఇస్తాడని సివిల్ డీవైఎస్ఈ అచ్యుతరామయ్య అన్నారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఎంఎస్ఆర్ ఇన్ఫ్రా అధినేత మారుతి శ్రీనివాసరావు పేదలకు బెడ్ షీట్లు పంపిణీ కార్యక్రమాన్ని మథర్ థెరిస్సా సేవా సంస్థ అధ్వర్యంలో నిర్వహించారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో వారు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి 25 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాన్ని చేసినటువంటి మారుతి శ్రీనివాసరావును ఈ సందర్భంగా వక్తలు అభినందించారు. ప్రతీ ఒక్కరూ తమకు తోచినంత సాయం చేస్తే పేదలు కూడా ఎంతోకొంత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ ఈశ్వర్, మథర్ తెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య, బోట్ల ప్రసాద్, ద్రాక్ష శ్రీను, బొజ్జం సంపత్, లిక్కి చంద్రశేఖర్, చిట్టి సంపత్ కుమార్ రెడ్డి, మునవర్, కొండ రాజు, బడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు మరో డాక్టర్ ప్రధానం

## విశ్రాంత ఎంఈఓకు దక్కిన అరుదైన గౌరవం

## పలువురు ప్రముఖుల అభినందనలు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని పాపకొల్లు గ్రామస్తులు విశ్రాంత ఎంఈఓ మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు మరో డాక్టర్ ప్రధానం చేశారు. గత నెల డిసెంబర్ 29న ఆదివారం హైదరాబాద్ లోని భాస్కర్ థియేటర్ ఆడిటోరియంలో జరిగిన సన్మాన సభలో మద్దిశెట్టి వెంకటేశ్వరరావు కు అమెరికా గవర్నమెంట్ డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ డాక్టర్ ఎమోస్ జేమ్స్ పిహెచ్డి చాన్స్ లర్ డిఐవియు ఇండియన్,డాక్టర్ కే పాల్ శామ్యూల్ పిహెచ్డి చైర్మన్ డిఎయుఎస్ఏ, డాక్టర్ కింగ్ ది మెయిన్ వైస్ ప్రెసిడెంట్ డిఏయూ ఇంగ్లాండ్, డాక్టర్ సిరీస్ పిహెచ్ ఆఫ్రికా డాక్టర్ సర్టిఫికెట్ తో గోల్డ్ మెడల్, మెమెంటో తొ డాక్టర్ వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన సభలో ప్రముఖ సినీ నిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్, ప్రముఖ సినీ నటులు పృథ్వీరాజ్, శశి,కిరణ్, సినినటి ముంతాజ్, రుద్రా స్టూడియో శ్రీనివాస్, ప్రసాద్, మెగా ఎంటర్ప్రైజెస్ అధినేత్రి శిరీష రెడ్డి పాల్గొన్నారు. మద్దిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యా రంగానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించిన ప్రముఖ యూనివర్సిటీలు, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక గౌరవ డాక్టరేట్లు ప్రశంసా పత్రాలు, సత్కారాలను అందించాయని, వాటితో పాటుగా అనేక బంగారు పతకాలు అందుకున్నానని తెలిపారు. డాక్టర్ లభించినందుకు డాక్టర్ ఎమోస్ జేమ్స్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ను ప్రత్యేకంగా అభినందించారు. వెంకటేశ్వరరావు కు అరుదైన గౌరవం దక్కడంతొ పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి





పిఆర్టియూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పిఆర్ టియూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం విద్యానగర్ కాలనీలోని పిఆర్టియూ జిల్లా కార్యాలయంలో జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు (డివి) అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి నిర్వహణలో అత్యవసర సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,మండల బాధ్యులు,జిల్లా బాధ్యులు, ఖమ్మం జిల్లా పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వై వెంకటేశ్వర్లు, రంగారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, అతిధులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా శ్రీపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రిటైర్ అయినటువంటి ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు డివి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ ప్రభుత్వ ధరతోనే ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సింగరేణి, ఐటీడీఏ లలో పనిచేస్తున్నటువంటి సిఆర్టిలకు మినిమం టైం స్కేలు అందించాలని ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి పెండింగ్ డిఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్నటువంటి పిఈటి పండిట్లను ఎస్ ఏ లుగా అప్ గ్రేడ్ చేయాలని, పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ఎస్జిటిలకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి పి ఆర్ టి యు టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జహంగీ షరీఫ్, నరసయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బజ్జూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బాధ్యులు సంగమేశ్వర రావు, ధనికొండ శ్రీనివాస్, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా రాష్ట్ర బాధ్యులు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

**సతీష్ గుండపునేని**

## ఘనంగా లూయీ బ్రెయిలీ 225 జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టివిపిఎస్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపాన గల నూతన సంఘ కార్యాలయంలో మొదట కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం, సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండుపునేని మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ 1809 సం. జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో జన్మించాడు. అతని తల్లిదండ్రులు మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ. బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువు కోవడానికి వెళ్ళాడు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి, అప్పటికి అమలులో ఉన్న "లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషిచేసాడు. అంధులకు పుస్తకాలు ప్రింటుచేయడానికిఅంతవరకు ఉన్న విధానాలు బ్రెయిలుకు లోపభూయిష్టంగా కనబడ్డాయి. అంధులకు చూసే అవకాశం లేదు. కనుక ఆ ప్రింటింగు విధానం స్పర్శపై ఎక్కువగా ఆధారపడి వుండాలని గ్రహించాడు. ఆ అక్షరాలు నున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా వుండాలని భావించాడు. ఒక గీతగా కాకుండా, చుక్కలు చుక్కలుగా వుంటే చదవటం తేలిక అని బ్రెయిల్ నిశ్చయానికి వచ్చాడు. 1821 లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి, తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసాడు. దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించాడు. లూయిస్ బ్రెయిలీ కృషి ఫలితమే నేడు అంధులు సైతం ఐ.ఏ.ఎస్ లుగా, సుప్రీంకోర్టు జడ్జిగా , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా అత్యున్నత సేవలందిస్తున్నారు, ఆయన ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గు దాస్, జిల్లా దివ్యాంగ ఉద్యోగ సంఘాల బాధ్యులు రమణయ్య, ఉపేంద్రమ్మ, టి వి పి ఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, కాటి నాగేశ్వరరావు,అబ్దుల్ నయీమ్, సాయిబాబా రాజయ్య, రమేష్ ,చాంద్ పాషా, గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# జిల్లా సేవాలాల్ బంజారా సంఘం నూతన వర్కింగ్ కమిటీ నియామకం



**చుంచుపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ బంజారా సంఘం నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ కోటేష్ నాయక్, రాష్ట్ర కోశాధికారిగా తేజావత్ రవికుమార్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడిగా భూక్య శోభన్ నాయక్ నియమితులు అయ్యారు. శనివారం మండల కేంద్రంలోని బంజర హిల్స్‌లో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ చేతులు మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లావుడ ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ కొత్తగా నియమితులైన వారు గిరిజన అభివృద్ధి కోసం హక్కుల కోసం సంఘం నిర్ణయం మేరకు పని చేయాలని కోరారు. సేవలాల్ బంజారా సంఘం అంటే ఒక పేరు, ఒక వ్యవస్థ, ఒక మార్గం, ఒక నివాదం అని తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాన్ని పరి రక్షిస్తూ రాజ్యాంగంలో గిరిజనులకు హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య కుమార్ నాయక్, జిల్లా కార్యదర్శి బోడ మంగ్యా నాయక్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు ధారావత్ నాగరాజు నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు బట్టు అశోక్ నాయక్, చంద్రగొండ మండల అధ్యక్షుడు బానోత్ దేవీలాల్ నాయక్, భానోత్ లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.